ChimataMusic.com
Patha Patala Parnasala

# మనసు మందారం.. ముద్దరాలి వయసు వయ్యారం

చిత్రం: రామాపురంలో సీత (1981)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: జె.వి.రాఘవులు

గీత రచయిత:

---

పల్లవి:

మనసు మందారం.. ముద్దరాలి వయసు వయ్యారం

చిలిపి సరసాలాడగానే సిగ్గే సింగారం.. ఆ బుగ్గే సింధూరం

మనసు మందారం.. అందగాని వయసు వైభోగం

పరువమందు పదును తేరి పలుకే బంగారం.. ఈ కులుకే గారాబం

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

నీ చిన్నెలు.. నీ వన్నెలు జీవమున్న అమరావతి శిల్పం

నీ అందెల ఈ చిందులు దేవలోక హావభావ నాట్యం

నీ చిన్నెలు.. నీ వన్నెలు జీవమున్న అమరావతి శిల్పం

నీ అందెల ఈ చిందులు దేవలోక హావభావ నాట్యం

దాగి.. దాగి.. దాగి దోబూచులాడింది పొంగే సల్లాపం

మనసు మందారం.. అందగాని వయసు వైభోగం

చిలిపి సరసాలాడగానే సిగ్గే సింగారం.. ఆ బుగ్గే సింధూరం

చరణం 2:

చిరునవ్వుల సిరివెన్నెల పందిరేసి సంబరాలు జరిపె

నీ ఒంపులు.. నీ సొంపులు దోర వయసు తోరణాలు నిలిపె

చిరునవ్వుల సిరివెన్నెల పందిరేసి సంబరాలు జరిపె

నీ ఒంపులు.. నీ సొంపులు దోర వయసు తోరణాలు నిలిపె

ఊగి.. ఊగి.. ఊగి ఉయ్యాలలూగింది ఉబికే ఉబలాటం

ఆ ఆ ఆ.. మనసు మందారం.. ముద్దరాలి వయసు వయ్యారం

చిలిపి సరసాలాడగానే సిగ్గే సింగారం.. ఆ బుగ్గే సింధూరం

మనసు మందారం.. అందగాని వయసు వైభోగం

పరువమందు పదును తేరి పలుకే బంగారం.. ఈ కులుకే గారాబం

ChimataMusic.com
Patha Patala Parnasala